

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

మంగళవారం,23 సెప్టెంబర్ 2025

8 పేజీలు


# జీఎస్టీ కొంత తగ్గింది - మరి కొంత పెరిగింది

- పాలు దగ్గర నుంచి ఏసి, బైక్, కార్లు వరకు భారీ ఊరట
- సిమెంట్ తగ్గుదల - నిర్మాణ రంగానికి మంచి ఊపు,
- రోగులకు అతిపెద్ద స్వాంతన
- పేద,మధ్య తరగతికి డబుల్ బోనంజా
- పొగాకు,ఆల్కహాల్‌కు మాత్రం వడ్డింపు !




**ఏలూరు,సూర్య ప్రతినిధి :** ఛాన్నాళ్ళు గా అమలులో ఉన్న వస్తు సేవల పన్ను (జీఎస్టీ )భారం నుంచి కొంత మేర ఊపిరి పీల్చుకునే అవకాశం దక్కింది. ఇటీవల జీఎస్టీ మండలి పెను సంస్కరణలు సిపార్సు చేయటం, కేంద్రం ఆమోద ముద్ర వేయడం జరిగింది.దీని ప్రకారం సోమవారం నుంచి అనేక వస్తువులు దగ్గర నుంచి నిత్యావసరలు దిగి వచ్చాయి. ఇంతకుముందు నాలుగు స్లాబ్ లలో జీఎస్టీ అమలులో ఉండేది.సబ్బులు దగ్గర నుంచిహొండా సిటీ కారు వరకు పన్ను భారం ఉండేది. తాజాసంస్కరణలతో నాలుగు స్లాబ్ లను రెండింటికి కుదించారు. ఈ కారణంగా మార్కెట్‌లో దాదాపు అన్నింటికీ కొత్త ధరల నిర్ణయం వర్తిస్తుంది.పేద, మధ్య తరగతి వర్గాలకు అతి భారీ ఊరటగా చెప్పవచ్చు.

**- నింగి నుంచి భువికి -**ఇప్పటి వరకు నాలుగు స్లాబ్‌లలో పన్నులు ఉండేవి. 5 నుంచి 28 శాతం మేర అందరిపై భారం పడేది. కానీ తాజా సవరణల కారణంగా పాలు, సబ్బులుతో సహా మరో 375 వస్తువులు ధరలు తగ్గనున్నాయి. సబ్బులు, షాంపూ, టూత్ పేస్ట్, టీ,కాఫీ,టివి, పుస్తకాలు,పెన్నులు,వంట నూనెలు, బట్టర్, నెయ్యి ధరలు తగ్గానున్నాయి. నిర్మాణ రంగానికి ఊపిరి పోసేలా సిమెంట్ ధరలు 28 నుంచి 18 శాతం తగ్గానున్నాయి.

**-వాహనాలు-రయ్యరయ్యన-**అలాగే దసరా వేళ వాహనాలు కొనుగోలుకు ఎక్కువ మంది ఆసక్తి చూపిస్తారు. జీఎస్టీ స్లాబ్‌ల కుదింపు తో ద్విచక్ర వాహనాలుతో పాటు చిన్న కార్ల కొనుగోలు చేయబోతున్న భారీ కలసి వస్తుంది. బైక్‌ల ధరలు 15వేలు నుంచి 18 వేలు వరకు తగ్గనున్నాయి. మార్కెట్‌లో పాతుకు పోయిన హీరో,హొండా రకం వాహన ధరలు తగ్గడం సహజం గానే అందరికి ఊరట కలిగిస్తోంది. అలాగే కార్లు ధరలు తగ్గి దాదాపు లక్షన్నర వరకు కొనుగోలు దారులు కు ఉపశమనం కలగనుంది.

**-రోగులకు - ఉపశమనం -** సాధారణంగా ధరలు ప్రతి సారీ ఔషాధాల ధరలు తగ్గేవి కావు. ఈసారి ఒక్కసారేగా పన్నులు

- తరువాయి 2లో..

# దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు

- అర్జీదారులతో స్వయంగా మాట్లాడి పరిష్కారం చూపాలి
- పిజిఆర్‌యస్‌లో అర్జీలు 306 - జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లాస్థాయి ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయీ అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు యల్.దేవకిదేవి, డిఆర్డిఏ పిడి ఆర్.విజయ రాజు, నగర పాలక సంస్థకమీషనరు ఏ.భానుప్రతాఫ్, సర్వే ఏడి అన్సారీలు అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ మన దగ్గరకు వచ్చిన ఫిర్యాదుదారులతో ఆప్యాయతతో పలకరించి సమస్యలను పూర్తిగా విని

- తరువాయి 2లో..

# చిన వెంకన్న ఆలయ అద్దాల మండపం నిర్మాణానికి రూ.1కోటి విరాళం



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** పవిత్ర పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయానికి ఏలూరు వాస్తవ్యులు బి కొండలరావు సోమవారం ఉదయం శ్రీ స్వామి వారి దేవాలయం నందు అద్దాల మండపము కట్టుటకు ఒక కోటి రూపాయలు విరాళముగా ఆలయ ఈవో ఎన్‌వి సత్యనారాయణమూర్తికి చెక్కును అందజేశారు.దాతకు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేసి విరాళా బాండు పత్రాలను, స్వామివారి ప్రసాదాలను అందించి అభినందనలు తెలిపారు.

# టీచర్ పోస్టులకు ఎంపికైన నలుగురు కానిస్టేబుళ్లు

### అభినందించిన జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లాలో పోలీస్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఇద్దరు మహిళలు,ఇద్దరు పురుషులు పట్టుదలతో టీచర్ ఉద్యోగాలు సాధించారు.మండవల్లి పిఎస్‌లోపనిచేస్తున్నఅఖిల శ్రావణి, లక్కవరం పిఎస్‌లో పనిచేస్తున్న వనజారాణి, ఏలూరు ట్రాఫిక్ పిఎస్‌లో పనిచేస్తున్న ఎం.సుబ్రహ్మణ్యం,ఏలూరు ఏఎన్‌ఎస్ పార్టీలో పనిచేస్తున్న యు.శ్రీనివాస్ టీచర్ ఉద్యోగాలు సాధించారు. జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ వీరిని సోమవారం ఎస్పీ ఆఫీసులో ఘనంగా సత్కరించారు.

# 24న మంత్రి రామానాయుడు కుమార్తె వివాహానికి సిఎం చంద్రబాబు రాక

### పాలకొల్లులో పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్‌పి





**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ఈనెల 24వ తేదీ బుధవారం జరగనున్న రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు కుమార్తె శ్రీజ,పవన్‌ల వివాహానికి ముఖ్యమంత్రి చంద్రబాబు రానున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో భాగంగా సోమవారం ఎంఎస్‌ఎల్‌ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ, ముఖ్యమంత్రి భద్రత సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంలో హెలిపాడ్ నిర్మాణం, కళ్యాణ వేదిక ప్రాంతాలను ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. హెలిపాడ్ వద్ద స్థానిక నాయకులు, ప్రముఖులు రాష్ట్ర ముఖ్యమంత్రిని

- తరువాయి 2లో..

# డిజిటల్ అరెస్టు పేరుతో కాల్ వస్తే కట్ చేయండి

### - ప్రజలకు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ విజ్ఞప్తి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఇటీవల కాలంలో సైబర్ నేరగాళ్లు 'డిజిటల్ అరెస్ట్' అనే కొత్త మోసం పద్ధతిని ఉపయోగిస్తూ, నిరపరాధులను బలవంత పరుస్తున్నారని,కాని ఎవరూ భయపడకుండా పోలీసులను సంప్రదించాలని జిల్లా ఎస్‌పి కె.ప్రతాప్ శివ కిషోర్ కోరారు. డిజిటల్ అరెస్ట్ అంటే ఏమిటి ?నేరగాళ్లు తాము పోలీసులు, సీబీఐ, ఎన్‌ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు లేదా ఇతర చట్ట అమలు సంస్థల వారమని చెప్పి, వీడియో కాల్ ద్వారా మీపై నేర కేసులు ఉన్నాయంటూ బెదిరిస్తారు.ఆతర్వాత,మీపై అరెస్టు ఆర్డర్ జారీ అయినట్లు చూపుతరని అన్నారు. ఇంటర్నెట్ ద్వారా అరెస్టు చేశామని చెబుతారు.తద్వారా మీరు భయపడేలా చేసి, డబ్బులు బదిలీ చేయించు కోవడమే వీరి ఉద్దేశ్యం.డిజిటల్ అరెస్టు చట్టపరంగా అసలు లేనిది. పోలీసు లేదా ఏ చట్ట అమలు సంస్థ కూడా ఇంటర్నెట్ ద్వారా అరెస్టు చేయదు.వీడియో కాల్,వాట్సాప్ లేదా సోషల్ మీడియా ద్వారా అరెస్టు జరిగే పరిస్థితే లేదు.ఎవరికైనా మీపై కేసు ఉంటే,అది అధికారిక పద్ధతుల్లో మాత్రమే తెలియజేస్తారు.ప్రజలకు సూచనలు ఇలాంటి కాల్స్ లేదా వీడియో చాట్స్‌వస్తే తక్షణమే కాల్‌ను కట్ చేయాలన్నారు.ఎట్టి పరిస్థితుల్లోనూ డబ్బులు పంపకండి.ఈ తరహా బెదిరింపు

- తరువాయి 2లో..

# ఉండి మండలంలో ఘనంగా పోషణ మాసోత్సవాలు





**ఉండి,మేజర్ న్యూస్ :** ఉండి మండలం ఉప్పులూరు, కలసిపూడి గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలలో సోమవారం పోషణ మాస ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో ఐసిడిఎస్ సూపర్వైజర్ మేరీ.బావ కుమారి పాల్గొని,ప్రారంభ బాల్యదశ సంరక్షణ, విద్య (ఈసీసీఈ) ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మూడు నుండి ఐదు సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అంగన్వాడీ కేంద్రాలలో పీపీ1, పీపీ2 ద్వారా అందించే విద్య, వారి మానసిక వికాసానికి ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. కేంద్రాలలో రోజువారీగా పిల్లలకు నేర్పించవలసిన కార్యక్రమాల గురించి తల్లులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.అనంతరం "స్వస్థ నారీ శక్తి" కార్యక్రమంలో భాగంగా, ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్ వద్ద గర్భిణులు, బాలింతలు మరియు పిల్లలకు అందించాల్సిన పౌష్టికాహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, వై సుజాత. ఎం ధనలక్ష్మి.చిన్నారుల తల్లులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ బాల త్రిపుర సుందరి అమ్మవారికి ప్రత్యేక అలంకరణ





**పాలకొల్లు,మేజర్ న్యూస్ :** శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం నందు సాయంత్రం ఆలయం చుట్టూ ఉన్న మాడవీధులలో 7మారేడు దళములతో7 ప్రదక్షిణ కార్యక్రమములు జరిగాయి. సోమవారం సాయంత్రం 6 గంటలకు శ్రీ బాల త్రిపుర సుందరి అలంకారముతో అమ్మవారి ప్రత్యేక అలంకరణ దర్శనం పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో అమ్మవారిని పూజించారు, ఆలయ కార్య నిర్వహణ అధికారి ముచ్చర్ల శ్రీనివాస్ పర్యవేక్షణలో జరిగింది.

## ప్రభుత్వ ఆసుపత్రిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



ఏలూరు,మేజర్ న్యూస్ : నగరంలోని కోర్టు సమీపంలో గాయాలతో ఉన్న వ్యక్తిని ఆర్టీసీ ఉద్యోగి ఒకరు ఈ నెల 14వ తేదీన ఆసుపత్రిలో చేర్పించాడు.

ఆ వ్యక్తి చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. సమాచారం తెలిసినవారు ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

## ఆదిత్య యూనివర్సిటీలో నేషనల్ ఫార్మాకోవిజిలెన్స్ వీక్ వేడుకలు




**గండేపల్లి, మేజర్ న్యూస్ :** గండేపల్లి మండలం సూరంపాలెంలో గల ఆదిత్య విశ్వవిద్యాలయం - ఫార్మసీ కళాశాలలో, నేషనల్ ఫార్మాకోవిజిలెన్స్ వీక్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదిత్య విశ్వవిద్యాలయం డిప్యూటీ ప్రో-చాన్సలర్ ప్రొఫెసర్ డా. ఎం. శ్రీనివాస రెడ్డి, ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తలుగా పాల్గొన్న డా. ఆర్. శ్రీనివాస రావు, ప్రొఫెసర్, ఫార్మకాలజీ విభాగం & సభ్యుడు, ఫార్మాకోవిజిలెన్స్ యూనిట్ డా. బి. రూప,, అసిస్టెంట్ ప్రొఫెసర్, ఫార్మకాలజీ విభాగంబీ రంగరాయ మెడికల్ కాలేజీ, కాకినాడ మరియు డా. పిల్ల శ్రీ సూర్య దుర్గాదేవి, ఫార్మాకోవిజిలెన్స్ యూనిట్ , రంగరాయ మెడికల్ కాలేజ్, కాకినాడ గార్లను పరిచయం చేశారు.నిపుణులు "ఫార్మాకోవిజిలెన్స్ రిపోర్టింగ్ అండ్ ఫైలింగ్" పై అవగాహన కలిగించే అంశాలను వివరించారు. విద్యార్థులు, అధ్యాపకులు ఉత్సాహంగా పాల్గొని డ్రగ్ సేఫ్టీ మానిటరింగ్, అనారోగ్యకరమైన ఔషధాలను నిషేధించే విధానం మరియు ఫార్మాకోవిజిలెన్స్ ప్రోగ్రాం ఆఫ్ ఇండియాకి రిపోర్టింగ్ చేయు విధానంపై విలువైన జ్ఞానం పొందారు. అదనంగా, ప్రాక్టికల్ కేస్ స్టడీస్ ద్వారా ఫారమ్ నింపే విధానంపై శిక్షణ పొందారు. ఈ సమావేశానికి విచ్చేసిన నిపుణులుకు మరియు రంగరాయ మెడికల్ కాలేజ్ ఫార్మకాలజీ విభాగానికి ఆదిత్య విశ్వవిద్యాలయ యాజమాన్యం తరఫున డా.డి.సతీష్ కుమార్, డీన్, ఆదిత్య ఫార్మసీ కళాశాల కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశం తమకు ఎంతగానో ఉపయోగపడుతుందని విద్యార్థులు తెలియజేసారు.

## తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్ఓలతో సమీక్ష

**పెద్దాపురంరూరల్,మేజర్ న్యూస్:** పెద్దాపురం తహశీల్దార్ కార్యాలయంలో సోమవారం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రీ ఇంటెన్సిటివ్ రివిజన్ యాక్టివిటిస్‌పై బిఎల్ఓలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా బిఎల్ఓలకు ఆమె పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిటి లక్ష్మీ కుమారి, బిఎల్ఓలు వాకాడ శ్రీనివాసరావు, నక్కా సత్యనారాయణ, అప్పారావు, త్సలికి దొరబాబు, ప్రసాదరావు, శ్రీనివాసరావు, ఫణికుమార్, వెంకటేశ్వరరావు, ఖండవిల్లి బాబూరావు, పలువురు బిఎల్ఓలు పాల్గొన్నారు.

# ఎర్ర కాలువ ప్రాజెక్టుకు భూములిచ్చిన రైతాంగాన్ని ఆదుకోవాలి

**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** ఎర్ర కాలువ ప్రాజెక్టుకు భూములు ఇచ్చిన చిన్న, సన్నకారు రైతులను ఆదుకోండి, నిరుపేద రైతులకు జీవనం కల్పించండి. మాకు హక్కులు ఉన్న భూములను మాకు ఇప్పించండి అంటూ డిమాండ్ చేస్తూ జంగారెడ్డిగూడెంలోని ఆర్డివో కార్యాలయం వద్ద సోమవారం మండలంలోని ఏ పోలవరం రైతులు ధర్నా నిర్వహించి, నినాదాలు చేశారు.సాగులో ఉన్న మిగులు భూములను కొంతమంది దౌర్జన్యముగా దున్ని వేస్తున్నారని రైతులు ఆర్డీవోకు మొర పెట్టుకున్నారు. అనంతరం ఆర్డివో ఎంవి రమణ కు బాధిత నిరుపేద రైతుల తరఫున మాజీ సర్పంచ్ బుద్దాల సత్యనారాయణ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు.సాగులో ఉన్న మిగులు భూములను కొంతమంది దౌర్జన్యంగా దున్నిస్తున్నారని రైతులు ఆర్టీవోకు విజ్ఞప్తి చేశారు.




## జీఎస్టీ కొంత తగ్గింది - మరి కొంత పెరిగింది

మొదటిపేజి తరువాయి

భారం తగ్గి 12 నుంచి 5శాతంకు తగ్గాయి.ఈ కారణంగా రోగులతో పాటు వారి కుటుంబాలకు అతి పెద్ద ఊరట.కాన్సర్ రోగులు వాడే మందులపై పూర్తిగా పన్ను తొలగించడంతో హర్షం వ్యక్తమవుతోంది.భీమా రంగం (ఇన్సూరెన్స్)పై కూడా ప్రభావం కనిపిస్తోంది. ఇప్పటికే భీమా కంపనీ పన్ను తగ్గడంతో తమ పాలసీలు పెంచుకునే పనిలో పడ్డాయి.

**ఇది కూడా మధ్య తరగతికి కలసి వచ్చేదే.- వీరికి మాత్రం నో** -జీ ఎస్టీ తగ్గింపు నిర్ణయం మాత్రం కొన్నింటికి మినహాయించారు. పొగాకు, ఆల్కహాల్, పాన్ మసాలా వంటివి హానికర వస్తువులు జాబితా లో చేర్చారు. వీటి ధరలు మరింత పెరగనున్నాయి. పొగ పీల్చే వారు,మద్యం సేవించే వారికీ ఇదొక షాక్. **- రంగంలో స్థానిక అధికారులు** -తగ్గిన ధరలు అందరికి తెలిసేలా వ్యాపారులు తమదుకాణం వద్ద బోర్డులు ప్రదర్శించాలని ఇంతకుముందు ఆదేశాలు వెలువడ్డాయి. వ్యాపారులు వీటిని అమలు చేస్తున్నదీ లేనిదీ పర్యవేక్షిస్తారు. తగ్గిన ధరలు గురించి అందరికి అర్థమయ్యేలా జాగ్రత్తలు తీసుకుంటారు. ధర తగ్గించకుండ వారిపై చర్యలుకు దిగుతారు.

## దరఖాస్తుల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు

మొదటిపేజి తరువాయి

చక్కని పరిష్కారం చూపాలని అన్నారు. పిజిఆర్ యస్‌లో ప్రజలు సమర్పించిన అర్జీలుపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అధికారులు క్షేత్రస్థాయిలో అర్జీదారులతో స్వయంగా మాట్లాడి నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు. ఏశాఖకు వచ్చిన అర్జీలు ఆయా శాఖ వారు మాత్రమే పరిష్కారంచూపాలని,వేరేశాఖకు పంపినట్లయితే కాలయాపనలు జరిగి సమస్యలు ఉత్పన్నం అవుతాయన్నారు. వచ్చిన ప్రతిఅర్జీని ఒక ఛాలెంజీగా తీసుకుని పరిష్కారం చేసినట్టయితే జూనియర్ అధికారులకు మంచిస్ఫూర్తి కలుగుతుందన్నారు.

**- అందిన అర్జీలలో కొన్ని -** చింతలపూడి మండలం చింతపల్లికి చెందిన సయ్యద్ బదురున్నీసా నా భర్త మాజీ సైనికులు కాలం చేశారు. గతంలో 4.80 ఏకరాలు భూమి పట్టా ఇచ్చారు. రిజిస్ట్రేషన్ చట్టంలోని 22 (ఏ) క్రింద నమోదు కాబడి ఉండుట వలన ఇబ్బందులు ఏర్పడ్డాయి పరిష్కరించాలని కోరారు, కొయ్యలగూడెం మండలం కన్నాయిగూడెం చెందిన నిమ్మగడ్డ భవాని కిషోర్ మా పొలంలో గ్రీన్ ఫీల్డ్ హైవే రోడ్డు వెళ్ళుచున్నది, మా పొలాలకు ఒక పుంత ఉంది ఇరువైపులా డ్రైనేజీ ఉండుటవలన మురుగునీరు పొలంలోకి వస్తుంది, మాకు కల్వర్టరు నిర్మాణం మంజూరు చేయాలని కోరారు, ముదినేపల్లి మండలం సింగరాయపాలెం చెందిన కాకర్ల కల్యాణి మా గ్రామంలో రేషన్ డిపో ఖాళీ అయినది, ఆ రేషన్ డిపో మా డ్వాక్రా సంఘ గ్రూప్ కి కేటాయించాలని కోరారు, ఏలూరు మండలం గోల్లాయిగూడెం చెందిన కాళ్ళ సుమప్రియ మా పిల్లలు ఇద్దరు ప్రవేటు కాన్వెంట్లో చదువుతున్నారు, పేదరికం వలన ప్రభుత్వ స్కూల్లో జాయిన్ చేసాను కాని ప్రవేటు స్కూల్లో డబ్బులు కడితేనే గాని టిసిలు ఇవ్వమని చెపుతున్నారని సమస్యను పరిష్కారం చేయాలని అర్జీని సమర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరేటు సూపర్డెంట్లు, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## 24న మంత్రి రామానాయుడు కుమార్తె వివాహానికి సిఎం చంద్రబాబు రాక

మొదటిపేజి తరువాయి

కలిసేందుకు ఎల్ -1, ఎల్-2 ఏర్పాట్లు, బారి కేడింగ్ ఏర్పాట్లు, హెలిపాడ్ నుండి కళ్యాణ వేదిక చేరుకునే మార్గం, ముఖ్యమంత్రి కాన్వాయ్ పార్కింగ్ ప్లేస్, గ్రీన్ రూమ్, విఐపి రూమ్, కళ్యాణ వేదిక డయాస్, తదితర ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ముఖ్యమంత్రి సెక్యూరిటీ అధికారి రఘు బాబు, అదనపు ఎస్పీ వి.భీమారావు, నరసాపురం ఆర్డీవో దాసిరాజు, డి.ఎస్.పి డాక్టర్ శ్రీ వేద, జిల్లా ఆర్ అండ్ బి అధికారి శ్రీనివాసరావు, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గీతా బాయి, మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, తహసిల్దార్లు వై.దుర్గా కిషోర్, గ్రంధి పవన్ కుమార్, మండల సర్వేయర్ ఎం.రాజామణి, తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ అరెస్టు పేరుతో కాల్ వస్తే కట్ చేయండి

మొదటిపేజి తరువాయి

కాల్స్, మెసేజ్‌లు వచ్చిన వెంటనే 112కి కాల్ చేయండి లేదా మీకు దగ్గరలోని పోలీస్ రిపోర్ట్ చేయాలని సైబర్ నేరాల ఫిర్యాదు కొరకు www.cybercrime.gov.inపోర్టల్‌ను ఉపయోగించాలని జిల్లా ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెగా హెల్త్, బ్లడ్ డొనేషన్ క్యాంప్





**నర్సాపురం,మేజర్‌న్యూస్ :**మెరుగైన ఆరోగ్య సంరక్షణ సేవల ద్వారా మహిళలు, పిల్లలకు సాధికారత కల్పించే లక్ష్యంతో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ అనే కార్యక్రమంలో భాగంగా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, శాసన సభ్యులు బొమ్మిడి నాయకర్ అధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళలకు మెగా హెల్త్, బ్లడ్ డొనేషన్ క్యాంప్ సోమవారం నిర్వహించారు. స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రతిజ్ఞ చేసిన అనతరం నర్సాపురం సిఐఎస్ఎఫ్ యూనిట్ జవాన్లు, వైయన్ కాలేజ్, విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.అనతరం మహిళలకు ఈఎన్‌టి సేవలు, రక్తపోటు, మధుమేహం దంత, కంటి,నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ ,గర్భాశయం ముఖ ద్వారా క్యాన్సర్ , ఇమ్యునైజేషన్ సేవలు, గర్భిణీ స్త్రీలకు ప్రసూతి సంబంధిత రక్తహీనత స్థాయి, క్షయ వ్యాధి హెచ్ఐవి స్క్రీనింగ్ పరీక్షలు, తల్లి, శిశు సంరక్షణ ఐసిడిఎస్ ,ఆయుష్ 5 లక్షల పిఎంజేఏవై హెల్త్ కార్డ్, అభా కార్డు కుటుంబ నియంత్రణ చర్మవ్యాధుల, మానసికవ్యాధుల పరీక్షలు, హెల్త్ కౌన్సెలింగ్ చేసి ఉచితంగా మందుల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభూవృద్ధి కమిటీ సభ్యులు డాక్టర్ కోటేశ్వరరావు, పోలిశెట్టి నళిని, పశ్చిమగోదావరి జిల్లా డిసిహెచ్ఎస్ డా పి.సూర్యనారాయణ, ఆసుపత్రి సూపరింటెండెంట్ సంతోష్ కుమార్, ఇంచార్జి ఆర్ఎంఓ లక్ష్మి ప్రశాంతి,రామకృష్ణ , సరస్వతి, చందన ప్రియాంకా, ఎన్‌సిడి మెడికల్ ఆఫీసర్ భారతి, మారుతి, బ్లడ్ స్టోరేజ్ యూనిట్ గరీమా ,డెంటల్ అజిత అయూష్ డాక్టర్లు, ఈఎన్‌టి డాక్టర్ సైక్యాట్రిక్ నర్సింగ్ సూపరింటెండెంట్ జ్యోతి, ఐసిటిసి హెల్త్ కౌన్సెలర్ జేసు ప్రసాద్ బాబు, హెడ్ నర్స్ ప్రమీల, వనజా, జనరల్ ఎల్టీ రవి, వైయన్ కాలేజ్ ప్రిన్సిపల్ కనకారావు ,వైయన్ కాలేజ్ కొ ఆర్డినేటర్ శ్రీ రామ కృష్ణ , ఎన్ఎస్ఎస్ పిఓ ఎస్ యాకోబ్ సోమేశ్వరి, ఓఎన్‌జిసి నర్సాపురం సిఐఎస్ఎఫ్ యూనిట్ అస్సిస్టెంట్ కమాండెంట్ శైలేంద్ర కుమార్ సత్పతి, ఇన్స్పెక్టర్ యూకే శిన్హా ,కామేశ్వరరావు గౌతమి కాలేజ్ ఎన్ఎస్ఎస్ పిఓ జయా ప్రకాష్ , బిజిబిఎస్ ఉమెన్స్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ పిఓ పిడి సునిల్, వై యన్ కాలేజ్ విద్యార్థులు, ఓఎన్‌జిసి సిఐఎస్ఎఫ్ యూనిట్ జవాన్లు మరియు భీమవరం కేవైఎస్ఎస్ సిబ్బంది, ఏలూరు ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ స్టాఫ్ , నర్సాపురం మండల ఐసిడిఎస్ స్టాఫ్, ప్రాధమిక ఆసుపత్రి స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, ఆషా వర్కర్లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## మారెళ్ళ ఆంజనేయులు జ్ఞాపకార్థం మైక్ సెట్ అందజేత



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** ఎడ్ల బజార్లో వేంచేసియున్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయానికి స్వర్గీయ మారెళ్ళ ఆంజనేయులు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రూ. 30 వేల విలువగల మైక్ సెట్‌ను ఆలయ కార్యనిర్వహణ అధికారి సతీష్‌కి అందజేశారు, అలాగే దేవి శరన్నవరాత్రుల మహోత్సవాల సందర్భంగా శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం, శ్రీ క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయం, శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘ భవనం, వివర్స్ కాలనీలోని మినీ ఫ్రెండ్స్ యూత్, దేశాలమ్మ ఆలయం వద్ద అత్యంత వైభవంగా మహోత్సవములు నిర్వహిస్తున్నారు, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి భక్తిని చాటుకుంటున్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ఉన్నమట్ల కపర్ది, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రేపాక ప్రవీణ్ భాను, పేర్ల రాము తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగాలు పొందిన వారికి సత్కారం



**నరసాపురం, మేజర్‌న్యూస్ :** స్థానికమీరా స్మారక గ్రంథాలయంలో చదువుకుని మెగా డీఎస్సీలో ఉద్యోగం పొందిన అభ్యర్థులకు మీరా గ్రంథాలయం కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సత్కరించారు.ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వహణ కమిటీ అధ్యక్షులు ముచ్చర్ల త్రిమూర్తులు, కార్యదర్శి కవురు పెద్దిరాజు మాట్లాడుతూ మీరా గ్రంథాలయమును మూడు సంవత్సరాల క్రితం సెమినార్ రీడింగ్ హాలును నిర్మాణం చేసి నిరుద్యోగ యువత, విద్యార్థులకు చదువుకొనుటకు సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పించి ఉచితంగా చదువుకునే అవకాశాన్ని కల్పించమన్నారు. డైలీ న్యూస్ పేపర్స్ వివిధ రకాల సాహిత్య పుస్తకాలను అందుబాటులో ఉంచమన్నారు. ఉచిత కంప్యూటర్ శిక్షణ, మహిళలకు ఉచిత కుట్టి శిక్షణ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థుల్లో యువతలో దేశభక్తిని పెంపొందే విధంగా జాతీయ నాయకులు సంఘసంస్కర్తల వర్ధంతి జయంతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితిలో గ్రంథాలయ కమిటీ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించమన్నారు.

మెగా డీఎస్సీలో పి సురేష్ టిజిటి తెలుగు డి, కిరణ్ కుమార్,యస్ఏఇంగ్లీష్ డి,ఎన్‌బాబు యస్ఏ,పిఈటిలు మీరా గ్రంథాలయంలో చదువుకుని ఉద్యోగాలు పొందడం అభినందనీయమన్నారు. అనంతరం ఉద్యోగాలు పొందిన అభ్యర్థులు గ్రంథాల యంలో చేసిన ఏర్పాటు ఎంతో ఉపయోగపడ్డాయి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ కమిటీసభ్యులు మంచిలినీలకంఠం,పొగాకు నారాయణరావు, నోములకొండ, బూడిద జోగేశ్వరరావు, జి ఆజాద్,కవురు నరసింహస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ, వార్డు సచివాలయాల సంఘం పట్టణ కమిటీ ఆవిర్భావం



**పాలకొల్లు, మేజర్‌న్యూస్:** స్థానిక మున్సిపల్ కార్యాలయము నందు ఆంధ్రప్రదేశ్ గ్రామ, వార్డు సచివాలయాల ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతనంగా ఆవిర్భావం ఇచ్చారు, దీనిలో భాగంగా పాలకొల్లు పట్టణ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు, అధ్యక్షులుగా దేవరకొండ రాజ్ కుమార్, అసోసియేట్ అధ్యక్షులుగా కొరకోట శివ సాయి తేజ, ఉపాధ్యక్షులుగా పెచ్చెట్టి కల్పన, కే శృతి కుమార్, ఎం నరసింహస్వామి, నెల్లిపురి గౌతమి, పెద్దిరెడ్డి అనూష, కార్యదర్శిగా దేవా శ్రీదేవి, ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీరామ వెంకట హరి కృష్ణ, కోశాధికారిగా సరిల్ల మహేష్ కుమార్, ఎన్నికల అధికారిగా షేక్ ఉమర్ అలీషా వ్యవహరించారు.

## వైద్య సేవలను వినియోగించుకోండి

**– టిడిపి మహిళా నేత గొల్లు దుర్గాదేవి**



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** ముఖ్యంగా మహిళల కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాయని, వీటిని మహిళలు వినియోగించుకోవాలని ఏరియా వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యురాలు, మాజీ కౌన్సిలర్ గొల్లు దుర్గాదేవి సూచించారు. స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్ర మంలో భాగంగా సోమవారం నూజివీడు ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళలకు మెగా హెల్త్ క్యాంప్ జరిగింది. ఈ మహిళల మెగా హెల్త్ క్యాంపును ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ గొల్లు దుర్గాదేవి, మెంబెర్స్ ముత్యాల కామేష్, ఇళయరాజాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా గొల్లు దుర్గ దేవి మాట్లాడుతూ మహిళల కోసం ప్రత్యేకంగా జరుగుతున్న వైద్య శిబిరాలలో ప్రభుత్వ వైద్యులు మహిళలకు అవసరమైన పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు అందచేస్తున్నారని చెప్పారు. సమాజంలోని అన్ని వర్గాల మహిళలు ఈ వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్యాంపులో ఎన్సిడి స్క్రీనింగ్, కాన్సర్ స్క్రీనింగ్, మహిళల హెల్త్ చెక్ అప్, మొదలగు 12 రకాల వ్యాధులకు పరీక్షలు చేసి ట్రీట్మెంట్ ఇస్తారు అని ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పద్మజారాణి అన్నారు .డాక్టర్ శ్రీనివాస్ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. వైద్యశాలకు చెందిన వైద్యులు, నర్సులు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మహిళ నుండి ఈ వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.

# శ్రీ అమ్మవారి ఉత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కామినేని





**అమ్మవారి కృప కటాక్షాలు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలి**

**కైకలూరు,మేజర్‌న్యూస్:** శ్రీ దేవిశరన్నవరాత్రులు మహోత్సవం పర్వదినాన్ని పురస్కరించుకుని ఈరోజు ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్,శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ కైకలూరులో వేంచేసి ఉన్న అమ్మలగన్నామ్మ శక్తిశ్వరూపిణి శ్రీ శ్యామలాంబ అమ్మవారి దేవస్థానం నందు దసరా నవరాత్రుల ప్రారంభోత్సవంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు ముందుగా అందరికి దసరా నవరాత్రుల ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృపా కటాక్షాలు నియోజకవర్గ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని అని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు, శాంతి, సమృద్ధి, సుఖ సంతోషాలు ప్రసాదించాలన్న సంకల్పంతోనే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసేమని తెలిపారు. ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే దిశగా కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తుందన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు మరియు దేవస్థానం సిబ్బంది భక్తులకు అసౌకర్యం లేకుండా చెయ్యాలని భక్తులందరికి అమ్మవారి దర్శనంకలిగించాలని ఎక్కడా కూడా అవాంచనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. భక్తుల కొరకు త్రాగు నీరు మరియు మౌలిక వసతులు ఏర్పాటు చెయ్యాలని అని అన్నారు. భక్తులందరు అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి ఆశీస్సులతో ఎల్లప్పుడూ ఆరోగ్యంగా సంతోషంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు, ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉత్సవ కమిటీ సభ్యులు, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చేకూరి రామబద్రిరాజు దంపతుల దాతృత్వంతో పాత బస్టాండ్‌కు సరికొత్త అధ్యాయ





**జిల్లా కలెక్టర్ నాగరాణి, ఎమ్మెల్యే కామినేని, రామరాజు, జెసి రాహుల్ కుమార్**

**భీమవరం,మేజర్‌న్యూస్:**చేకూరి రామబద్రిరాజు, పార్వతి దంపతుల ఆర్థిక సహకారముతో భీమవరం పాత బస్టాండ్ ప్రాంగణములో రూ.55 లక్షల వ్యయంతో నిర్మించబడిన నూతన ఆర్టీసీ కాంప్లెక్స్ ను సోమవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్,ముఖ్యమంత్రికార్యక్రమాల సమన్వయ కర్త మంతెన వెంకట సత్యనారాయణ రాజు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.తొలుత నూతన ఆర్టిసి కాంప్లెక్స్ లో శాస్త్రోక్తతంగా పూజలు నిర్వహించిన అనంతరం నాలుగు ప్లాట్ ఫామ్ లను, శిశువులకు పాలు ఇచ్చే గది, రిజర్వేషన్ అండ్ కార్గో కౌంటర్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భవ్య భీమవరంలో భాగంగా చేకూరి రామబద్రిరాజు, పార్వతి దంపతుల ఆర్థిక సహకారముతో భీమవరం పాత బస్టాండ్ నూతన ఆర్టిసి కాంప్లెక్స్ ను నిర్మించుకోవడం ఎంతో సంతోషించదగిన విషయం అన్నారు.ఏళ్ల తరబడి కనీస మౌలిక వసతులు లేకుండా మహిళలు, పిల్లలు,దూర ప్రాంతాల ప్రజలు ఎంతో ఇబ్బంది పడ్డారని,వారికిచక్కటి సౌకర్యవంతమైన కాంప్లెక్స్ నిర్మాణానికి ముందుకువచ్చి పూర్తిచేసిన రామబద్రిరాజువారి హృదయాల్లో స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. రామబద్రిరాజు కుటుంబాన్ని ప్రోత్సహించి కార్యరూపందాల్చేలా చేసిన లైన్స్ ఇంటర్నేషనల్ సిహెచ్ కృష్ణంరాజును ప్రత్యేకంగా అభినందించారు.నిర్మాణకార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయడానికి కృషిచేసిన భీమవరం మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి కే.ప్రవీణ్ కుమార్‌రెడ్డి, మున్సిపల్‌కమిషనర్ కే.రామచంద్ర రెడ్డి లను అభినందించారు. భవ్య భీమవరం అభివృద్ధికి దాతలు హితోధికంగా ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

కైకలూరు శాసనసభ్యులు కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన భీమవరం పాత బస్టాండ్‌కు కొత్త నిర్మాణాలు చేయించడంలో కృషిచేసిన జిల్లా కలెక్టర్ ఎంతో అభినందనీయులు అన్నారు. అన్ని ప్రభుత్వమే చేయాలంటే సాధ్యమయ్యే పని కాదని, చేసేది మంచి పని అయితే భీమవరంలో దాతలకు కొరవులేదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి కార్యక్రమాల సమన్వయకర్త మంతెన వెంకట సత్యనారాయణ రాజు, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి, భీమవరం ఆర్డీవో మరియు మున్సిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ కె.ప్రవీణ్ కుమార్ రెడ్డి, భీమవరం ఆర్టీసీ డిపో మేనేజర్ ఎన్.వి.ఆర్. వరప్రసాద్,భీమవరంమున్సిపల్‌కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ వేగేశ్న సూర్య నారాయణ రాజు, తహసీల్దార్ రావి రాంబాబు, జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు కొటికలపూడి గోవిందరావు, మాజీఎఎంసి చైర్మన్ కోళ్ళనాగేశ్వరరావు,లైన్స్ ఇంటర్నేషనల్ సిహెచ్. కృష్ణం రాజు, స్వచ్ఛంద సేవకులు కంతేటి రామ రాజు, స్థానిక నాయకులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన చైర్ పర్సన్ దంపతులు





**నర్సాపురం,మేజర్‌న్యూస్** : దసరా ఉత్సవాలు సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, జయరాజు దంపతులుప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ గున్న మురళీకృష్ణ, పలువురు ఉద్యోగులతో పాటు కోటిపల్లి సురేష్, తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని కొప్పర్రు గ్రామంలోదసరా ఉత్సవాలు సందర్భంగా గణేశుల సుబ్బయ్య, అంజమ్మ, డాక్టర్, ఆచంట లావణ్య, తదితరులు ప్రత్యేక పూజలు చేశారు. పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు.

# ఆయుధ డిపో నిర్మాణంపై అపోహాలు వద్దు జీవనోపాధికి,ఉద్యోగావకాశాలు

**స్వార్థపరుల మాటలు నమ్మకండి - బొరగం**



**బుట్టాయగూడెం,మేజర్‌న్యూస్** : ఆయుధ డిపో నిర్మాణంతో నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుంది.ఈ ప్రాజెక్టుతో ఏలూరు నియోజకవర్గానికి మంచి పేరు వస్తుంది. ఈ ప్రాజెక్టుతో స్థానిక గిరిజనులకు అన్ని రకాలుగా మేలు జరుగుతుందని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు స్పష్టం చేశారు. మండలంలోని బుసరాజు పల్లి గ్రామంలో నియోజవర్గం క్యాంప్ కార్యాలయం నందు సోమవారం పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ జీలుగుమిల్లి మండలం వంకవారి గూడెం గ్రామ పంచాయతీలో ఆయుధ డిపో నిర్మాణం పూర్తి అయితే పోలవరం నియోజకవర్గం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుం దని అన్నారు.ఈ ప్రాంతంలోని ప్రజలుకు యువతకు జీవనోపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటుందని తెలిపారు. రూ.2వేల 500 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టు నిర్మించాలని కేంద్రం చూస్తుదన్నారు. పోలవరం నియోజకవర్గంలో నౌకాదళ ఆయుధగారం ప్రాజెక్టు ఏర్పాటు చేసేందుకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్రంతో సంప్రదింపులు చేసి గిరిజనులకు ఉద్యోగ అవకాశాలు మెరుగుపరిచేలాగా ప్రయత్నాలు చేస్తున్నారని తెలియజేశారు. అన్ని రకాల ఉద్యోగాలు స్థానికులకే వస్తాయని చెప్పారు.ఈ ప్రాజెక్టు పూర్తయితే పోలవరం నియోజవర్గం రూపు రేఖలు మారిపోతాయని అభివృద్ధిలో దూసుకుపోతుందని అన్నారు.కొంతమంది స్వార్థపరులు తమ స్వార్థంకోసం ఈ ప్రాజెక్టును అడ్డుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో జీసీసీ డైరెక్టర్ మడకం కన్నపరాజు, కాకి లక్ష్మి,STసెల్ రాష్ట్ర కార్యదర్శిలు గొంది నాగేశ్వరరావు,మొడియం సింగరాజు,JSP మండల పార్టీ అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు,జిల్లా అధికారప్రతినిధిజారం చాందిని,బుట్టాయగూడెంమండలం ఉపాఅధ్యక్షులు కేరం వెంకటేశ్వరావు, పాయం అరుణ్ దువ్వేల. దుర్గారావు,కారంసురేష్, పైదా వసంతరావు, కొమరం మల్లేశ్వరావు,తెల్లం వెంకటేశ్వరరావు,కుంజం గంగులు, మొట్టం రమణ, మడివి నాగార్జున, తాతి సోమలమ్మా, తాతి శాంతి కుమారి, పైదా దుర్గ, కొమరం కృపమణి,మడివి జ్యోతి,సోయం దుర్గ,కూరంగంగరాజు, చాప రవి,మడకం రామకృష్ణ,పూసం ముక్కామ్మ, మొటెం కన్నయ్య, రాజన వెంకటేశ్వరరావు, గోపి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ విద్యార్థి విభాగం

# రాష్ట్ర కార్యదర్శి రాహుల్‌కు శుభాకాంక్షలు



**నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన గంటా రాహుల్ రిచర్డ్స్‌కు పలువురు వైసీపీ నేతలు శుభాకాంక్షలు తెలిపారు. శనివారం వైసిపి పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి నియామక పత్రం అందజేసిన విషయం తెలిసిందే. కాగా సోమవారం వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు ముదునూరి ప్రసాదరాజు, మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, ఎంపీపీ మైలాబత్తుల సోనీ, వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, నర్సాపురం నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు చిన మిల్లి చంద్రశేఖర్, సీనియర్ న్యాయవా దులు ఇంజేటి జాన్ కెనడి, నల్లమిల్లి జోసెఫ్, సర్పంచులు దొండ ˇపాటి వెంకట్, నల్లి వరలక్ష్మి, ఎంపీటీసీలు చిన్నం వెంకట్రావు, బద్దా శాంత కుమారి, మాల మహానాడు నియోజకవర్గ కన్వీనర్ కాకిలేటి ఆనంద్ కుమార్ తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు. విద్యార్థుల సమస్యల కోసం పోరాడి మరింత ఉన్నత స్థాయికి చేరాలని వారు ఆకాంక్షించారు.

# శరన్నవరాత్రులతో గ్రామాల్లో పండుగ శోభ

**అమ్మవారికి తొలి పట్టు వస్త్రాల సమర్పించి తొలి హారతి ఇచ్చిన చాట్రాతి భవాని శేఖర్ దంపతులు**



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్:**జీలుగుమిల్లి లో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ జగదాంబ అమ్మవారికి దసరా శరన్నవరాత్రులు పురస్కరించుకొని మొదటిరోజు బాలా త్రిపుర సుందరి దేవిగా ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. అమ్మవారికి వేకువ జామున ఆలయ కమిటీ మాజీ చైర్మన్ చాట్రాతి భవాని శేఖర్, సుబ్బలక్ష్మి దంపతులు శ్రీశ్రీ జగదాంబ అమ్మవారికి పట్టు వస్త్రాలను సమర్పించి అలంకరించి గజమాలను వేసి తొలి హారతినిచ్చి పండితులు చిరంజీవి శర్మ వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ చిర్రి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమి స్తారని తెలిపారు. కోరిన కోరికలు తీర్చే తల్లిగా పరిసర గ్రామాల ప్రజలు ఇలవెల్పుగాజగదంబఅమ్మవారు పూజలందు కుంటున్నా రని పరిసర ప్రాంతాల ప్రజలు జగదాంబ అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించి ముక్తిని పొందాలని కోరారు. శరన్నవ రాత్రుల్లో భాగంగా అమ్మవారి ఆలయ ప్రాంగణం విద్యుత్ కాంత ులతో దగదగా మెరిసిపోతూ భక్తులకు కనువిందు చేస్తుంది. అలాగే దర్భ గూడెం లోని శ్రీ భూలక్ష్మి దేవి అమ్మవారికి, పి రాజ వరం గ్రామంలో దుర్గాదేవిప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బాల త్రిపురసుందరి దేవిగా విశ్వదుర్గేశ్వరి అమ్మవారు



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లి గూడెం 17వ వార్డు విశ్వదుర్గేశ్వరి పేటలో కొలువై ఉన్న విశ్వదుర్గేశ్వరి సమేత ఆనందే శ్వర స్వామి వారి ఆలయం నందు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్కార ్యదర్శి, పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ ఆధ్వర్యంలో ఆలయ కమిటీసభ్యులచే 32వ వార్షికోత్సవదేవి శరన్నవరాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయి. విశ్వదుర్గేశ్వరి అమ్మవారిని బాలత్రిపురసుందరిదేవిగా తీర్చి దిద్దారు. ఈఆలయం నందు సుమారుగా 60మంది భవానిలు మాలను ధరించి దీక్షచేపట్టి దశమిఅన్నిరోజులుకూడా అమ్మవారి సేవలో కొనసాగుతారు. భద్రిరాజు పరదేశి శర్మ నేతృత్వంలో పెన్నాడ చిన్న సత్యనారాయణ శుభవాణి దంపతులచే నవగ్రహ మండపరాధనా మరియు కలశ స్థాపనతో శరన్నవరాత్రి దసరా మహోత్సవములు ప్రారంభించారు.

# గ్రామసభలు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి



**మండవల్లి/ కైకలూరు, మేజర్‌న్యూస్:** ప్రత్యక్ష ప్రజాస్వామ్యానికి గ్రామాల అభివృద్ధికి కీలకమైన గ్రామసభలను ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యంగా నిర్వహిస్తున్నారని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ అప్పారావు పేర్కొన్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా అక్టోబర్ 2 నుంచి సక్రమంగా గ్రామసభలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని నాయకులు రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ గోపాల్‌కు సోమవారం అర్జీ అందజేశారు. అధికారుల తీరు వల్ల ప్రజలు గ్రామసభల వైపు కన్నెత్తి చూడడంలేదని, మౌళిక వసతులు ఏర్పడటం లేదన్నారు. గ్రామసభలకు 20 రోజులు ముందుగా షెడ్యూలను తయారు చేసి ప్రణాళికలు సిద్ధం చేయాల్సి ఉండగా 1, 2 రోజులు ముందు మాత్రమే షెడ్యూలును తయారు చేస్తున్నారని విమర్శించారు.

ప్రభుత్వ నిబంధనలు మేర గ్రామసభలు ఎక్కడా నిర్వహించడం లేదని, దీంతో గ్రామసభలకు అధికారులు, ఓటర్లు కూడా హాజరు కావడంలేదని.ప్రజాస్వామ్యానికి ఆచరణ రూపమైన గ్రామసభలను కొన్ని గ్రామాలలో నిర్వహించడ ంలేదని, ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల అభివృద్ధి నంస్థ (ఎ.పి.హెచ్. ఆర్.డి.ఐ, బాపట్ల) మరియు ప్రజలుహాజరు కావడం లేదని తెలిపారు.

యువజన సంఘాలు, చేతివృత్తుల వారి సంఘాలు, కులపెద్దలు సహాకారముతో గ్రామసభలపై విస్తృతముగా ప్రచారం చేయాలని, ఇంటింటికి నోటీసులు ఇచ్చి పౌరులకు అవగాహన కల్పించి ప్రజలు గ్రామసభలో పాల్గొనేటట్లు చేయాలని మండల అధ్యక్షుడు గంజాల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు వై.శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షుడు బండారు వెంకయ్య కోరారు.

# ప్రతి ఒక్కరూ సమతుల్య ఆహారం తీసుకోవాలి : బీసిడిపిఓ దీప్తి




**కైకలూరు, మేజర్‌న్యూస్:** కైకలూరు ప్రాజెక్ట్ పరిధిలోని ఆటపాక పంచాయతీ పరిధిలో పోషణ్ మా, స్వస్థనారి స శక్తి పరివార అభియాన్ కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ దీప్తి మాట్లాడుతూ పోషణ్ మా కార్యక్రమాలు నెల రోజులు, స్వస్థనారిసశక్తి పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరాలు 15 రోజులు జరుగుతాయని తెలియజేశారు. పోషకాహారం తీసుకోవడం వల్ల రక్తహీనత రాదని, నిత్యవసరాలు అయినటువంటి ఉప్పు ,ఆయిల్, మైదాపిండి ,రిఫైండ్ పంచదార, తెల్ల బియ్యం ఎక్కువగా వాడకూడదని, నిత్యం వాడే ఈ ఐదు సరుకుల్ని కనీసం 10 శాతం తగ్గించి నిదానంగా వాడడం మానేయాలని తెలియజేశారు .మనం తీసుకునే ఆహారం వల్లే మన ఆరోగ్యం ఉంటుందని తెలియజేశారు.ప్రతి ఒక్కరూ సమతుల్య ఆహారం తినాలని సూచించారు.

కొల్లేటికోట పీహెచ్సీ డాక్టర్ హేమచంద్ మాట్లాడుతూ వైద్య శిబిరాలలో ప్రతి ఒక్కరూ ముఖ్యంగా స్త్రీలు స్క్రీనింగ్ టెస్టులు చేయించుకుని, అవసరమైన మెడిసిన్స్ వాడాలని సూచించారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ టీ.వీ .ఎల్.బి .ప్రసన్నకుమార్, ఐసీడీఎస్ సూపర్వైజర్ శ్యామల గౌరి, హెల్త్ సూపర్వైజర్ నాగమణి, సిహెచ్ఓ పైడమ్మ ,ఏఎన్ఎం ఆదిలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు విజిత ,మునీంద్ర ,ఆశా కార్యకర్తలు గ్రామ పెద్దలు కన్న వెంకటేశ్వరరావు, బాల వెంకట దుర్గారావు, పంచాయతీ సెక్రెటరీ కిరణ్ కుమార్, గర్భవతులు బాలింతలు, పిల్లల తల్లులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ముదినేపల్లి వైస్ జంక్షన్ సెంటర్లో డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు అనుమతులివ్వాలి – రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షుడు ఎస్ఎన్‌జే బాబురావు





**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ముదినేపల్లి వై జంక్షన్ సెంటర్‌లో ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు సేవా నాగ జగన్ బాబురావు జిల్లా, మండల స్థాయి అధికారులకు వినతి పత్రాలను అందజేశారు.

ముదినేపల్లి జాతీయ రహదారి విస్తరణ పనులు వేగంగా జరుగుతున్నాయని ఆర్ అండ్ బి అధికారులను అనుమతి కోసం విన్నవించుకున్నారు. ప్రజాభిప్రాయ సేకరణ చేసి వారి అభీష్టం మేరకు వై జంక్షన్ రింగ్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టుకునేం దుకు అనుమతులు ఇవ్వాలని జిల్లాకలెక్టర్ , ఆర్డీవో తో పాటు తాహసిల్దార్ ఎస్ కె లతీఫ్ పాషా , ఎంపీడీవో వై రామకృష్ణలకు వినతి పత్రాలను అందజేశారు.

# శరన్నవరాత్రుల ప్రారంభం రోజే జీఎస్టీ సంబరాలు

ప్రధాని మోడీ, నిర్మలా సీతారామన్ చిత్రపటానిక పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే కామినేని



**కైకలూరు,మేజర్‌న్యూస్:** దసరా నవరాత్రి ఉత్సవాల రోజే దేశంలోని ప్రజలకు జీఎస్టీ సంబరాలు తీసుకువచ్చాయి. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ నేతృత్వంలోని జిఎస్టి కౌన్సిల్ ఆమోదించి పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు చేసేలా వివిధ కంపెనీలు జీఎస్టీ తగ్గుదలకు అనుగుణంగా తమ ఉత్పత్తుల ధరను తగ్గిస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించాయి. దాదాపు 375 వస్తువుల ధరలు తగ్గనుండటంతో దేశ ప్రజల్లో హర్షం వ్యక్తం మవుతుంది. ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ అస్యూరెన్స్ కమిటీ చైర్మన్, శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ కైకలూరు స్థానిక గాంధీబొమ్మ సెంటర్ నందు జీఎస్టీ తగ్గించినందుకు ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి, మరియు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు ముందుగా ప్రధాని నరేంద్ర మోడీకి కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సామాన్యుడి జీవితాలల్లో వెలుగులు నింపారు. జిఎస్టి తగ్గింపుతో నిత్యావసరాలు సరుఖులు, ఎలక్ట్రానిక్స్ వస్తువులు, వాహనాలు మొదలగు వాటిపై అన్నింటిమీద ధరలు తగ్గాయి అని తెలిపారు. ధరలు తగ్గిన వస్తువులకు సంబంధించి ఆయా దుకాణాలు, షోరూమ్‌లో బోర్డులు ఏర్పాటు చేయాల్సిందిగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. దసరా సందర్భంగా కేంద్రం దేశమంతటా ఆనంద దాయకం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఆకర్షణగా బలుసులమ్మ తల్లి



**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడేపల్లిగూడెం గ్రామ దేవత బలుసులమ్మ అమ్మవారిని దేవీ నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు బాలా త్రిపుర సుందరీ దేవి అలంకరణలో అమ్మవారు దర్శనమిచ్చారు. 6 టన్నుల పండ్లుతో అలంకరణ భక్తుల్ని ఆకట్టుకుంది. దేవస్థానం అర్చకులు మరియు ఆలయ చైర్మన్ రంగం అంజి మాట్లాడుతూ బలుసులమ్మ అమ్మవారి ఆలయంలో అంతరాలయం, గర్భాలయం, మండపం అంతట వివిధ రకాల ఫలాలతో అలంకరణ చేసి అమ్మవారి ఆలయాన్ని దేదీప్యమానంగా అలంకరించారని ఆయన అన్నారు. రాష్ట్ర విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ రకాల ఫలాలతో గజమాలను అమ్మవారికి అర్పించడం చరిత్రలో ఎన్నడూ జరగలేదని నేడు ప్రప్రథమంగా అమ్మవారి వేడుకలలో గజమాలతో అలంకరించి నియోజకవర్గ ప్రజలకు అమ్మవారి ఆశీర్వాదాలు మెండుగా ఉండాలని కోరారు. జనసేన పార్టీ యువ నాయకులు బొలిశెట్టి రాజేష్, తోట రాజా, కాళ్ళ గోపికృష్ణ, నీలపాల దినేష్, అమ్మవారిని దర్శించుకున్నారు

# ఆశ వర్కర్ల సమస్యలపై ధర్నా




**వేలేరుపాడు,మేజర్‌న్యూస్ :** ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు.ఉద్యోగ భద్రత,ఈ యస్ ఐ ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అలవెన్సు అందజేయాలని,కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలపై జీఓ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటియూసీ మండల కార్యదర్శి కారం దారయ్య, కారం కుమారి,కరటం సీతామాలక్ష్మి,దాసరి రేవతి, శారద తదితరులు పాల్గొన్నారు.

# బాధితుల కుటుంబాలకు రూ.25 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** అడిగినవారికి కాదనకుండా ప్రజాసేవ ధ్యేయంగా జనసేన అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు తలపెట్టిన లక్ష్యసాధన దిశగా బొలిశెట్టి శ్రీనివాస్ ప్రయాణం చేస్తున్నారని ఆయన తనయులు బొలిశెట్టి రాజేష్ అన్నారు. తాడేపల్లిగూడెం జనసేన క్యాంప్ కార్యాలయంలో సోమవారం సీఎం సహాయనిధి చెక్కులు బొలిశెట్టి రాజేష్ చేతుల మీదగా పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా బొలిశెట్టి రాజేష్ మాట్లాడుతూ పదవులను ఆశించి ఏనాడూ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పని చేయలేదని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేశారని అన్నారు. గ్రామ స్వరాజ్యం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా తాడేపల్లిగూడెం నియోజకవర్గం అభివృద్ధికి బొలిశెట్టి శ్రీనివాస్ పనిచేస్తున్నారని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రజల ఆరోగ్య పరిస్థితులను పార్టీ నాయకుల ద్వారా తెలుసుకుని ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సీఎం రిలీఫ్ ద్వారా నేటి వరకు సుమారు రూ 3 కోట్ల రూపాయలను ప్రజలకు అందించి ప్రజారోగ్యం ను కంటికి రెప్పలా చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వర్తనపల్లి కాశి, పుల్లా బాబి, అడపా ప్రసాద్, తోట రాజా, కసిరెడ్డి మధులత, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శిధిలావస్థలో కామవరపుకోట శాఖా గ్రంధాలయ భవనం







**కామవరపుకోట / జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ :** యువతకు ,విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించే కామవరపుకోట శాఖా గ్రంథాలయం శిథిలమై కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నందున గ్రంథాలయానికి వచ్చి విలువైన సాహిత్యాన్ని అధ్యయనం చేయడానికి నిత్యం వచ్చే వారు సాహిత్య ప్రియులు కూలిపోవటానికి సిద్ధంగా ఉన్న గ్రంథాలయంలోనికి రావడానికి ఆందోళన చెందుతున్నారు. చింతలపూడి నియోజకవర్గంలో రాజకీయాలకు కీలక కేంద్రమైన గ్రంథాలయం గురించి పట్టించుకునే వారు కరువయ్యారని, నిత్యం గ్రంథాలయానికి వచ్చే వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు సర్పంచ్లు మారినా ఎంపీపీలు జడ్పీటీసీలు శాసనసభ్యులు మారినా గ్రంథాలయం గురించి పట్టించుకోకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోందని గ్రంథాలయం లీడర్స్ ఫోరం ప్రతినిధి టీవీఎస్ రాజు ఆందోళన వ్యక్తం చేశారు. నవంబర్ మాసంలో జరిగే గ్రంథాలయ వారోత్సవాలకు ప్రణాళికబద్ధంగా వారం రోజులు పాటు నిర్వహించే గ్రంథాలయ వారోత్సవాలకు కవులను కళాకారులను విద్యార్థులను యువకులను మేధావులను సమీకరించి కార్యక్రమానికి ముందుండి నడిపించేది తామేనని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి గాంధీ జయంతి నెహ్రూ జయంతి తదితర కార్యక్రమాల నిర్వహణ సందర్భంగా యువజన విద్యార్థులకు వ్యాసరచన పోటీలు కళాకారులకు సాంస్కృతిక పోటీలు నిర్వహిస్తున్నప్పటికీ చివరి రోజు అందర్నీ సమీకరించి విజేతలైన వారికి బహుమతులు అందించడానికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించి సభ నిర్వహించాలంటే చాలా కష్టంగా ఉందని తెలిపారు. ఆదివారం నిర్వహించాల్సిన గురజాడ అప్పారావు తాపీ ధర్మారావుల జయంతి సభను జరుపుకోవడానికి స్థానిక గ్రంథాలయంలో అవకాశం లేనందున 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న టీ నర్సాపురం శాఖ గ్రంథాలయంలో జరుపుకోవలసిన పరిస్థితి ఏర్పడిందని టీవీఎస్ రాజు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ఓట్లతో గద్దెనెక్కిన ప్రజా ప్రతినిధులు ప్రజలకు విజ్ఞానాన్ని అందించే గ్రంథాలయ నిర్మాణానికి బాధ్యత తీసుకుని మండల కేంద్రమైన కామవరపుకోటలో గ్రంథాలయ నిర్మాణానికి నైతిక బాధ్యత ప్రజా ప్రతినిధుల దేనని ఏపీ ప్రజానాట్యమండలి ఏలూరు జిల్లా సీనియర్ నాయకులు టీవీఎస్ రాజు కూటమి పెద్దలకు హితవు పలికారు.

# వైద్య శిబిరాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి



**కొయ్యలగూడెం రూరల్, మేజర్న్యూస్** :కొయ్యలగూడెం మండలం పరిధిలో ఉన్న వేదాంతంతపురం గ్రామం నందు ఆయుస్మాన్ ఆరోగ్య మందిర్ వద్ద స్వాస్థ్ నారీ సశక్త్ పరివార్ అభయాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ జి టి ఎస్ రాజు, జన సేన నాయకులు అప్పన ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేకంగా ఈ శిబిరం ఏర్పాటు చేసిందని అందరూ వినియోగించుకోవాలని తెలిపారు. వైద్యధికారి డా.గీతారాణి మాట్లాడుతూ మహిళలల్లో రొమ్ము కాన్సర్, గర్భాశయ కాన్సర్ ప్రారంభ దశలో గుర్తించక పోతే చాలా ప్రమాదకరం అని, ఈ శిబిరం వద్ద మహిళలకు కాన్సర్ స్క్రీనింగ్ పరీక్ష ఉచితంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఆరోగ్య విస్తరణ అధికారి ఎల్ సుబ్రహ్మణ్యం కాన్సర్ లక్షణాలు, పరీక్షలు, చికిత్స విధానాలు గురించి, రక్తపోటు, మధుమేహం వ్యాధుల నియంత్రణ, నివారణకు పాటించాల్సిన చర్యలు గురించి అవగాహన కల్గించినారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి టి శ్రీను, సూపెర్వైసర్లు బాషా, మరియమ్మ, ఏమ్ ఎల్ హెచ్ పిలు వినోద్ కుమార్, రవితేజ, యువరాజు, ఏ ఎన్ ఏమ్ మాణికుమారి, గంగాదేవి, బేబీ కుమారి, హెల్త్ అసిస్టెంట్లు సుబ్బారావు, మోహన్, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మావుళ్ళమ్మ అమ్మవారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ నాగరాణి



**భీమవరం,మేజర్ స్యూస్ :** నుండి దేశవ్యాప్తంగా దేవి శరన్నవరాత్రులు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. దీనిలో భాగంగా పశ్చిమగోదావరి జిల్లా ఇలవేల్పు మావుళ్ళమ్మ అమ్మవారు సువర్ణ రజిత కవచలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.జిల్లా కలెక్టర్‌కు దేవస్థానం ప్రధాన అర్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ, వేదపండితులు స్వాగతం పలకగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.వేద పండితులు ఆశీర్వచన మండపం నందు ఆశీర్వచనాలు అందజేయగా మావుళ్ళమ్మ దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ శేషవస్త్రం ప్రసాదాలు అందచేసారు.

# 2029 ఎన్నికల్లో జగన్మోహన్‌ని రెడ్డి సీఎం చేయడమే లక్ష్యం



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: మా రాజకీయ ప్రస్థానం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తగా మొదలైందని, పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి 2029 ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయడమే మా లక్ష్యం అని మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకులు జెట్టి గురునాధరావుతో పాటు పార్టీలో వివిధ విభాగాలలో రాష్ట్ర పదవులు వచ్చిన నాయకులు తెలిపారు.పార్టీలో నాయకులకు పదవులు వచ్చిన సందర్భంగా సోమవారం జంగారెడ్డిగూడెం లో మచిలీపట్నం పార్లమెంట్ పరిశీలకులు జెట్టి గురునాధరావు ను మర్యాద పూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు.ఆయనను కలిసిన వారిలో రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం కార్యదర్శి రాపోలు భావనా రుషి,రాష్ట్ర పార్టీ బూత్ కమిటీ కార్యదర్శి కనికళ్ళ ప్రసాద్ ఉన్నారు. వీరిని గురునాధరావు అభినందించారు. భావనా ఋషి, ప్రసాదు పార్టీ పట్టణ,మండల అధ్యక్షులు కర్పూరం గవరయ్య గుప్తా, ఓరుగంటి నాగేంద్ర, నాయకులు ముప్పిడి శ్రీను, జెట్టి ఆదిత్య, ముప్పిడి అంజి, కౌన్సిలర్ ఉగ్గం ప్రసాద్, పట్టణ ప్రధాన కార్యదర్శులు చిప్పాడ వెంకన్న, వీరవల్లి సోమేశ్వరరావు, చిత్తపురి శేఖర్, గుబ్బల అబ్బాస్, నేకూరి కిషోర్, కాసర శేషారెడ్డి,మహమ్మద్ జబీర్ తదితరులను కూడా కలిశారు.

# కాంగ్రెస్ పార్టీకు కొత్త రథసారథులు

**– పాలకొల్లు, పోడూరు, యలమంచిలి మండల అధ్యక్షుల నియామకం**



**పాలకొల్లు,మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీభవన్‌లో పాలకొల్లు పట్టణ పోడూరు, యలమంచిలి మండల అధ్యక్షుల ప్రయాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాతపాటి హరికుమార్ రాజు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కొర్రగింజల హరికిరణ్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.పట్టణ అధ్యక్షుడిగా గోగులమండ భాస్కరరావు, యలమంచిలి మండల అధ్యక్షుడిగా గోడి రామ్మోహన్రావు, పోడూరు మండల అధ్యక్షుడిగా బొలిశెట్టి భాను ప్రకాష్‌లను నియమించినట్లు ప్రకటించి వీరికి నియామక పత్రాలను అందించారు. పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి పథంలో పయనించేలా కృషి చేయాలని అధ్యక్షులకు ఈ సందర్భంగా సూచించారు. ఈ సందర్భంగా కన్వీనర్ హరికృష్ణ మాట్లాడుతూ రోడ్ చోర్ కార్యక్రమంలో భాగంగా పాలకొల్లు నుంచి 20వేల సంతకాలు ఈసీకు పంపుతామని ఆయన అన్నారు. డిసిసి అధ్యక్షుడు పాతపాట హరికుమార్ రాజు మాట్లాడారు,ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైస్ మిల్లు ఆకస్మికంగా తనిఖీ చేసిన జేసి రాహుల్ కుమార్



**భీమవరం,మేజర్ స్యూస్ :** జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి పట్టణంలో సో మవారం సాయ ంత్రం సత్య సాయి ట్రేడర్స్ రైస్ మిల్లును సంబంధిత శాఖల అధికారులతో కలిసి ఆకస్మికంగా సందర్శిం చారు.ఈ సందర్భంగా ఆయన రైస్ మిల్లులో గోనెసంచులను పరిశీలించారు. వివరాలను అడిగి తెలుసుకున్నారు. సంచులు నాణ్యతను క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. చిరిగివున్న సంచులను వెంటనే కుట్టించాలని మిల్లరును ఆదేశించారు. 2025-26 ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు సంబంధించి రైతులకు నాణ్యమైన గోనె సంచులను మాత్రమే అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మిల్లర్స్‌కు సూచించారు.ఈ సందర్భంలో సివిల్ సప్లయ్ జిల్లా మేనేజరు ఎండి ఇబ్రహీం, డీఎస్ఓ ఎన్.సరోజ, ఏ ఎస్ ఓ ఎం.రవి శంకర్, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# మద్యం షాపుల్లో ఎమ్మార్పీ రేట్లకే మద్యం అమ్మాలి : ఎక్సైజ్ సిఐ.అశోక్



**కామవరపుకోట, మేజర్ న్యూస్ :** చింతలపూడి ప్రొహి బిషన్ అండ్ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని చింతలపూడి, కామవరపు కోట, లింగ పాలెం, టి.నరసాపురం మండలాల లోని మద్యం దుకాణ దారులు మద్యాన్ని ఎమ్మార్పీ ధరలకే విక్ర యించాలని చింతలపూడి ఎక్సైజ్ సిఐ పేర్కొన్నారు. నిబంధనలకు వ్యతి రేకంగా అమ్మకాలు సాగిస్తే ఆషాపులపై చట్టపరంగా చర్యలు తీసుకుం టామని సిఐ మద్యందుకాణ దారులను హెచ్చరించారు.

# అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి వాహనమిత్ర అందాలి

## – దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలి



**ఏలూరు,మేజర్ న్యూస్** : వాహనమిత్ర పథకం అర్హుడైన ప్రతి లబ్ధిదారుడికి అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఎంపిడిఓ లను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి సోమవారం వాహనమిత్ర పథకం కింద అందిన దరఖాస్తులపై జిల్లా పరిషత్ సీఈఓ, ఎంపిడిఓ లతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ వాహనమిత్ర పథకం కింద అందిన దరఖాస్తుల పరిశీలన కార్యక్రమం వెంటనే పూర్తిచేయాలన్నారు. జిల్లాలో వాహనమిత్ర పథకానికి 11770 దరఖాస్తులు అందాయని, వాటిలో 7581 దరఖాస్తులు ఈ–కెవైసి పూర్తి అయ్యాయని, మిగిలిన దరఖాస్తుదారుల ఈ–కెవైసి పనులు వెంటనే పూర్తిచేసి, అర్హులైన దరఖాస్తుదారుల పరిశీలన వెంటనే పూర్తి చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం వాహనమిత్ర పథకం కింద అర్హులైన వాహన యజమానులకు ఆర్థిక సహాయ అందిస్తున్న దృష్ట్యా, గ్రామ సచివాలయాలు ద్వారా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల దరఖాస్తులను పరిశీలించి, పెండింగ్ లో ఈ–కెవైసి ప్రక్రియ, దరఖాస్తుల పరిశీలనలను వెంటనే పూర్తిచేయాలనీ కలెక్టర్ ఎంపిడిఓ లను ఆదేశించారు. దరఖాస్తుల పరిశీలన, అర్హుల ఎంపికలో ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలన్నారు.జిల్లా పరిషత్ సీఈఓ శ్రీహరి, జిల్లాలోని ఎంపిడిఓ లు పాల్గొన్నారు.

## రొయ్యల చెరువులలో వర్మీ కంపోస్ట్ వాడాలి

### – తడి చెత్తను వర్మీ కంపోస్ట్‌గా తయారీకి చర్యలు : జిల్లా కలెక్టర్



**భీమవరం,మేజర్ న్యూస్** : జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో సోమవారం ఏర్పాటు వర్మీ కంపోస్ట్ స్టాల్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సందర్శించారు. అనంతరం కిలో ఒక్కింటికి రూ.10 చొప్పున చెల్లించి కొనుగోలు చేసిన రైతులకు 4.5 టన్నుల వర్మీ కంపోస్ట్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలోని గ్రామ సచివాలయాల ద్వారా కిలో పది రూపాయల చొప్పున చెల్లించి కావలసినవారు వర్మీ కంపోస్ట్ ను పొందవచ్చునని అన్నారు. అలాగే ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఆవరణలో వర్మీ కంపోస్ట్ స్టాల్ ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు. రొయ్యల చెరువుల్లో వర్మికంపోస్ట్ వాడటం వల్ల నీటి నాణ్యత మెరుగుపడుతుందని అన్నారు. వర్మీ కంపోస్ట్ కావలసిన వారు గ్రామంలోని సచివాలయాల ద్వారా పొందవచ్చునని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు.సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా గ్రామ వార్డు సచివాలయం అధికారి వై.దోసి రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి రామ్ నాథ్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## జనసేన నేతలపై కొందరి టిడిపి నాయకులు చేస్తున్న వ్యాఖ్యలు సరికాదు



**పెనుమంట్ర,మేజర్ న్యూస్** : కూటమి ప్రభుత్వంలోని జనసేన నాయకుల పైన టిడిపిలోని కొందరు నాయకులు చేస్తున్న అనుచిత వ్యాఖ్యలు తగవని మండలంలోని భట్ల మగటూరు గ్రామ జనసేన పార్టీ అధ్యక్షుడు బయ్యే బాలాజీ సోమవారం ఇక్కడ తీవ్రంగా విమర్శించాడు. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఆ పార్టీ నాయకులు కొడాలి నాని, పేర్ని నాని, రోజా ఇలా కొంతమంది ఎమ్మెల్యేలు బూతులు అనుచిత వ్యాఖ్యలు చేసి నామరూపాలు లేకుండా పోయారని అన్నారు.

ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో తెలుగుదేశం ఎమ్మెల్యేలు బోండా ఉమా బుచ్చయ్య చౌదరి జనసేన అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మంత్రి నాదెండ్ల మనోహర్ లపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరి కాదని ఆయన అన్నారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు పవన్ కళ్యాణ్ కూటమి దిశగా ఆలోచించకపోతే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేది కాదని అన్నారు.

# 25న గుంటూరులో జరిగే బహిరంగ సభ విజయవంతం చేయాలి




**ఏలూరు,మేజర్ న్యూస్**: ఉపాధ్యాయులకు బోధనేతర పనుల నుంచి విముక్తి కలిగించాలని, పాఠశాలలో ఒత్తిడి లేకుండా పనిచేసే వాతావరణం కల్పించాలని, ఉమ్మడి సర్వీస్ రూల్స్ ద్వారా ప్రమోషన్లు కల్పించాలని, 12వ పిఆర్సి కమిషనర్ను వెంటనే నియమించాలని, డిఎ లు విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్న డీజే బకాయిలు వెంటనే చెల్లించాలని, సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఈనెల 25వ తేదీన గుంటూరు శ్రీ వెంకటేశ్వర జ్ఞాన మందిరం నందు జరగబోయే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని యుటిఎఫ్ ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రవికుమార్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలలో సమాంతర మీడియం కొనసాగించాలని, 29 శాతం ఐఆర్ ను ప్రకటించాలని, సెప్టెంబర్ 2004 కంటే ముందు నియామక ప్రక్రియ పూర్తి అయిన వారికి కేంద్ర ప్రభుత్వం మెమో నెంబర్ 57 ప్రకారం పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని, కోవిడ్ సమయంలో చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియామకాలు కల్పించాలని, సరెండర్ లీవ్ బకాయిలను వెంటనే చెల్లించాలని , మున్సిపల్ టీచర్ల పీఎఫ్ సమస్య పరిష్కరించాలని కోరుతున్నట్లు తెలిపారు.యుటిఎఫ్ జిల్లా కేంద్ర కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎస్.కె ముస్తఫాలీ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో యూటీఎఫ్ రణభేరి పోస్టర్ ఆవిష్కరణ జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బి సుభాషిణి, జిల్లా సహాధ్యక్షులు జి వెంకటేశ్వర రావు,జిల్లా కార్యదర్శులు ఈ శివశంకర్, కే కమల్ కుమార్, జి అంజనాదేవి జిల్లా ఆడిట్ కన్వీనర్ బి మోహన రావు, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎండీ జిక్రియ , వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## లంబాడీలను ఎస్టీ రిజర్వేషన్ నుండి తొలగించాలి

### ఆదివాసీ సంక్షేమ పరిషత్



**వేలేరుపాడు, మేజర్న్యూస్** : ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని,లంబాడీలను ఎస్టీ రిజర్వేషన్ నుండి తొలగించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు సోడే సీతారామయ్య డిమాండ్ చేశారు. మండలంలోని పాత పుచిరాల గ్రామంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ 1950 సం.నాటికి గుర్తింపు పొందిన ఆదివాసీల జాబితాలో నకిలీలు చేరి ఎస్టీ రిజర్వేషన్లు పొందుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగాలలో లంబాడీలు మాత్రమే ఉన్నత స్థాయికి చేరుతున్నారన్నారు.జీ ఓ నం.3 ఆదివాసీలను అణిచివేత చర్య అని, లంబాడీలను ఎస్టీ రిజర్వేషన్ నుండి తొలగించే వరకు ఉద్యమిస్తామని తెలిపారు. రాజకీయ లబ్ధి కొరకు 1976 సం.నుండి ఎస్టీ రిజర్వేషన్ల లలో లంబాడీలను చేర్చుతున్నారని ఆరోపించారు.ఈ నెల 28న నిర్వహించే ఛలో ఆదివాసీ,ఛలో భద్రాచలం కార్యక్రమాన్ని 9 తెగల ఆదివాసీలు ఐక్యతతో విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి ఊకె ముత్యాల రావు,ఉపాధ్యక్షులు మిరియాల వెంకటేష్, సోడే కన్నారావు,తమ్మయ్య,కళ్యాణ్, వీ రేశ లింగం పంతులు,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు తమ్మిలేరులో పడి వ్యక్తి మృతి



**పెదవేగి,మేజర్ న్యూస్** : మండలంలోని బి.సింగవరం గ్రామానికి చెందిన గుడ్డేటి ప్రకాశం (40) అనే వ్యక్తి ఆదివారం గేదెలు మేపేందుకు విజయరాయి సమీపంలో ఉన్న తమ్మిలేరు కాల్వ గట్టుకు వెళ్ళాడు. గేదెలు మేపుతున్న సమయంలో ప్రమాదవశాత్తు అతను కాలుజారి తమ్మిలేరులో పడ్డాడు. సమాచారం అందుకున్న పెదవేగి పోలీసులు సోమవారం అతని మృతదేహం కోసం ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బందితో కలిసి వెతికారు,సోమవారం మధ్యాహ్నం మృతదేహం లభించింది. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## జీఎస్టీని తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయానికి కృతజ్ఞతలు



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** ఇటీవల కేంద్ర ప్రభుత్వం జీఎస్టీని తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని కి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ పెనుమంట్ర మండలం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు మారుతి కృష్ణ అధ్యక్షతన అభినందన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల సాధారణ మధ్యతరగతి ప్రజలకు ఆర్థికంగా ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ కి బిజెపి నాయకులు పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ ప్రసాద్ రెడ్డి, ఓబీసీ జిల్లా అధ్యక్షులు పుల్లాజి, కృష్ణారెడ్డి, కల్కి రెడ్డి, అన్నవరం, చంద్ర రావు, వెంకట్రావు, తాతారెడ్డి, పృధ్విరాజ్, మణికంఠ, యశ్వంత్ రెడ్డి, సాపాటి ప్రసాద్, జగదీష్ రెడ్డి, బన్ను, ప్రధాన కార్యదర్శులు భాను ప్రసాద్, రాజేష్ ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన వాసవి మాత 58వ శ్రీదేవి శరన్నవరాత్రులు





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్‌లో వేంచేసియున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో 58వ శ్రీదేవి శరన్నవరాత్రిమహెూత్సవాలు వైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం సాంప్రదాయ పద్ధతిలో ఆలయ పురోహితుల పర్యవేక్షణలో హుండీ ప్రారంభోత్సవ పూజాది క్రతువులు ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు,భక్తుల సమక్షంలో జరిగింది. తాడేపల్లిగూడెం శ్రీ ఆర్య వైశ్య సంఘం గౌరవాధ్యక్షులు మారం వెంకటేశ్వరరావు పర్యవేక్షణలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు వబిలిశెట్టి నటరాజ్ పర్యవేక్షణలో పూజాది కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. శ్రీ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కొర్లపర రాము, కార్యదర్శి నున్నా సుందర్రావు, కోశాధికారి భోగవల్లి రమేష్ పూర్వాధ్యక్షులు వబిలిశెట్టి నటరాజ్, పేరూరి కాశయ్య డైరెక్టర్లు పూజాది కార్యక్రమాలలో పాల్గొన్నారు. తొలి రోజు వాసవి మాత బాలా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉత్సవమూర్తి అలంకారంలో ఆదిలక్ష్మి గా పూజలు అందుకున్నారు. బ్రహ్మశ్రీ కొంపెల్ల రామంవారి నేతృత్వం లో వారి కుమారులు ప్రభాకర్ శాస్త్రి సోదరులు ,30 మందిని వేద పండితుల సమక్షంలో జరుగుతున్న ఈ క్రతువుకు చక్క వెంకట రామ రమణమూర్తి దంపతులను ఇంటి వద్ద నుండి పూర్ణకుంభంతో దేవాలయానికి వేదమంత్రాల నడుమ పూజాది కార్యక్రమాలకు స్వాగతం పలికారు. సాయంత్రం 8 మంది దంపతులు అష్టోత్తర శతకమల హెూమంలో పాల్గొన్నారు. ఈ పూజాది కార్యక్రమాలకు ఆలయ కార్యదర్శులు ఆలపాటి సత్యనారాయణ ఆలపాటి చిన్న వివిధ కమిటీల సభ్యులు భక్తులకు ఏ అసౌకర్యం జరగకుండా నిర్వహించారు.

## శ్రీ కనకదుర్గమ్మ ఆలయంలో ఘనంగా దసరా మహెూత్సవం



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక కొత్తపేట 12 పంపుల సెంటర్ వేంచేసియున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సోమవారం ఆలయ కమిటీ సభ్యులు, దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారిని రీనా మాధురి వారి సంయుక్త ఆధ్వర్యంలో దసరా మహెూత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.దేవి నవరాత్రుల మొదటి రోజు శ్రీ బాల త్రిపుర సుందరి దేవి అలంకరణతో దర్శనం ఇచ్చారు.ఈ అవతారంలో అమ్మవారిని దర్శించి పూజించటం వలన సంతాన ప్రాప్తి కలిగి వంశభివృద్ధి చెందును.మంగళ వాయిద్యాల నడుమ అమ్మవారి భజనలు, సంకీర్తనలు, అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణమంతా మారు మ్రోగింది. అమ్మవారికి, ఆలయానికి వివిధ రకముల పుష్పాలతో విద్యుత్ దీపాలతో అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.ఆలయ ప్రధాన అర్చకులు తునికి పాటి సాయి శర్మ భక్తులచే అష్టోత్తర శతనామ పూజలు,కుంకుమ పూజలను నిర్వహించి తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు.

## దసరా మహెూత్సవాలు ఆలయాలకు శరన్నవరాత్రుల శోభ





**ద్వారక తిరుమల, మేజర్ న్యూస్:** మండలంలోని గ్రామాలు లో దసరా ఉత్సవాలను అత్యంత వైభవముగా నిర్వహిస్తున్నారు. కుంకుళ్ళమ్మవారు, కన్యకా పరమేశ్వరి అమ్మవారు, కండిగల అమ్మవారు అమ్మవారు,శ్రీ బాలా త్రిపుర సుందరి అలంకరణలో భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. కాళికామాత అమ్మవారి గుడి వద్ద అమ్మవారి ప్రతిమను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని పంగిడిగూడెం గ్రామంలో 4వ వార్షికోత్సవ దసరా ఉత్సవాలు వైభవముగా ప్రారంభించారు. కుంకులమ్మ ఆలయ ప్రధాన పూజారి భైరవ స్వామి మాట్లాడుతూ లలిత త్రిపుర సుందరి దేవి మంత్రాన్ని జపించడం ద్వారా శారీరక ఆకర్షణ,తేజస్సు పెరుగుతాయని భక్తుల విశ్వాసం,సంపద,ఆర్థిక స్థిరత్వం,సమగ్ర శ్రేయస్సు, కలుగుతాయని భక్తి,విశ్వాసము, ఏకాగ్రతను, పెంచి ఆధ్యాత్మిక అభ్యాసాలతో చిరత్వాన్ని అమ్మ అందిస్తుందని ఆయన తెలిపారు.వేకువ జాము నుండి మహిళా భక్తులు ఆలయాలకు చేరుకుని భక్తిశ్రద్ధలతో అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఓటర్ల జాబితా అవకతవకలపై కాంగ్రెస్ సంతకాల సేకరణ



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాజనాల రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఆఫీస్ నుండి పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద రాహుల్ గాంధీ ఆదేశానుసరం పీసీసీ అధ్యక్షులు వైస్ షర్మిల రెడ్డి పిలుపు మేరకు ఓటర్ల జాబితా అవకతవకలపై సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. అనంతరం రామ్మోహన్ మాట్లాడుతూ ఈ నెల 15 నుండి అక్టోబర్ 15 వరకు సంతకాల సేకరణ జరుపుతామని అన్నారు. కేంద్రంలో 3వ సారి గద్దెనెక్కి అనేక అవకతకవలకు పాల్పడుతున్న ప్రభుత్వం కి వ్యతిరేకంగా లక్ష సంతకాల సేకరించి అధిష్టానానికి పంపడం జరుగుతుంది త్వరలోనే బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి గద్దె దించే ప్రయత్నం ప్రజలలో ఆలోచన వున్నదన్నారు. దీనిలో బాగంగా 7 నియోజకవర్గ ఇంచార్జులు మాజీ ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజ,బొడ్డు నోబెల్ ,మరీదు కృష్ణ ,ఆలపాటి నరసింహ మూర్తి,పెద్దిరెడ్డి సుబ్బారావు, గౌతు సత్యేంద్ర ,ఎం. బుచ్చిరాజు ,కట్టా నాగరాజు గౌడ్ ,బి. వెంకటరమణ ,లంక రామ్మోహన్ ,గౌడ రంగబాబు ,వై.నాగేంద్ర చక్రవర్తి సేవాదళ్ సుబ్బారావు తదితరులు పాలొన్నారు.

## కిడ్నీ బాధిత రోగికి కె9 సంస్థ ఆర్థిక సహాయం





**జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్:** కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చేయించుకుంటున్న బాదరాల రాంబాబు 48 కు కాపు సంక్షేమ సంస్థ కే9 ద్వారా రూ.15 వేలు ఆర్థిక సహాయం సోమవారం అందించారు. కే9 అధ్యక్షులు తొమ్మిదేళ్ళ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కే9 బృందం స్థానిక సుబ్బమ్మపేటలో రాంబాబు నివాసం ఉంటున్న ఇంటికి వెళ్లి అతని పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. రాంబాబుకు భార్య, కుమారుడు ఉన్నారు. గత కొంతకాలంగా కిడ్నీలు పనిచేయకపోవడం తో ప్రభుత్వ సహాయంతో ప్రైవేటు హాస్పిటల్లో డయాలసిస్ చేయించుకుంటున్నానని రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా కే9 అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ తాము సహాయం చేయడంతో పాటు, ప్రభుత్వం నుంచి పెన్షన్ వచ్చే విధంగా చూస్తామని తెలిపారు. గౌరవాధ్యక్షులు దాకారపు కృష్ణ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఇబ్బందులలో ఉన్న కాపు కుటుంబాలకు తొలి ప్రాధాన్యమిస్తూ, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు. కష్టం వస్తే కాపు కాద్దాం అనే నినాదంతో ముందుకు వెళుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శీలం కృష్ణంరాజు, సహాయ కార్యదర్శి మనికే సత్యనారాయణ, డాక్టర్స్ వింగ్ అధ్యక్షులు డాక్టర్ దుట్టా శివశంకర్, సాంఘిక సంక్షేమ విభాగం అధ్యక్షులు గణిత ఆనంద ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి గణపవరంలో దసరా ఉత్సవాలు ప్రారంభం



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్ :** మండలంలోని రెడ్డి గణపవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ విశ్వేశ్వర కనకదుర్గ అన్నపూర్ణ అమ్మవారి ఆలయం నందు అమ్మవారిని నిలబెట్టడం జరిగింది. విజయదశమి దసరా ఉత్సవాలు సందర్భంగా విగ్రహదాత సాగిరాజు సత్యనారాయణ రాజు చంద్ర దంపతులు పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు తరలివచ్చారు.

# జిల్లా కలెక్టర్‌తో ఇంచార్జ్ జిల్లా బీసీ సంక్షేమ అధికారి భేటీ



**భీమవరం,మేజర్‌న్యూస్:** కలెక్టరేట్ చాంబర్ నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని సోమవారం ఇంచార్జ్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖఅధికారి ఏ.విసూరిబాబు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.జిల్లాలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వసతి గృహాల్లో మెరుగైనమౌలికవసతులు కల్పించడం జరిగిందిన్నారు. అన్ని వసతి గృహాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి చిన్న చిన్న సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించాలన్నారు. వీరు కాకినాడ జిల్లా పెద్దాపురం డివిజన్ అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారిగా పనిచేస్తూ భీమవరం డివిజన్ అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారిగా బదిలీపై వచ్చారు. అనంతరం వీరికి ఖాళీగా ఉన్న జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి పోస్ట్ నందు ఇంచార్జ్ గా బాధ్యతలను అప్పగిస్తూ ఉత్తర్వులను జారీ చేయడం జరిగింది.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 5 అర్జీలు



**పెద్దాపురం,మేజర్‌న్యూస్:** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాల యంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి 5 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కార్యాలయ ఏఓ మాధవరావు తెలిపారు.ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారుకు ఆయన సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎడిఎ దైవకుమార్, డిఎల్‌పిఓ కార్యాలయ ఏఓ మైథిలి, ఎఎస్‌డబ్ల్యూఓ వాణి, హౌసింగ్ ఏఇ రవిశంకర్, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.